# 3. భాషాభాగములు

1. 'తెలుపు, నలుపు' అను పదాలు ఏ భాషాభాగమునకు చెందినవి?

   ఎ) జాతి నామవాచకం  బి) క్రియా నామవాచకం  సి) గుణ నామవాచకం  డి)ఇవన్నీ

2. నామవాచకములకు బదులుగా వాడే భాషాభాగం

   ఎ) అవ్యయము  బి) క్రియ  సి) సర్వనామం  డి) విశేషణం

3. కింది వానిలో మధ్యమ పురుష సర్వనామము ఏది?

   ఎ) నేను  బి) నీవు  సి) వాడు  డి) మేము

4. గుణములను గురించి తెలుపు భాషాభాగమేమి?

   ఎ) నామవాచకం  బి) సర్వనామం  సి) క్రియ  డి) విశేషణము

5. 'పెట్టెలో పుస్తకమున్నది' ఇందు'లో' అనేది ఏ విభక్తి ప్రత్యయము

   ఎ) షష్ఠీ  బి) చతుర్థీ  సి) సప్తమీ  డి) ద్వితీయ

6. పనులను, స్థితులను తెలియజేసే పదాలను ఏమంటారు?

   ఎ) విశేషణము  బి) అవ్యయము  సి) క్రియ  డి) సర్వనామము

7. అవ్యయము అనగా

   ఎ) లింగ శూన్యము  బి) వచన శూన్యము  సి) విభక్తి శూన్యము  డి) ఇవన్నీ

8. పదాలను కలిపినప్పుడు ఉకారాంత పదాల మీద 'నున్' రావడాన్ని ఏమంటారు?

   ఎ) అవ్యయము  బి) విభక్తి  సి) సముచ్ఛయము  డి) ఇవేవీకాదు

9. ఆశ్చర్యం, భయం మొదలైన వాటిని తెలిపే పదాలను ఏమంటారు

   ఎ) విశేషణము  బి) ఆశ్చర్యాద్యర్థకము  సి) అవ్యయము  డి) క్రియ

10. ఈ క్రింది వాటిలో చతుర్థీ విభక్తిలో వచ్చు ప్రత్యయమేది?

    ఎ) అందు  బి) వలన  సి) గురించి  డి) కొరకు

11. కింది వాటిలో ఉత్తమ పురుష సర్వనామం ఏది?

    ఎ) నేను  బి) మేము  సి) మొదటిరెండు  డి) అది

12. 'అతడు', 'ఆమె' అనేవి ఏ సర్వనామాలు

    ఎ) ప్రథమ పురుష  బి) అధమ పురుష  సి) ఉత్తమ పురుష  డి) మధ్యమ పురుష

13. 'ఇ, టి, తి' వర్ణములను ఏమంటారు?

    ఎ) అనౌప విభక్తికాలు  బి) ఔప విభక్తికాలు  సి) మొదటి రెండు  డి) వక్రములు

14. సంస్కృతమున వచనములు ఎన్ని విధములు

    ఎ) 3  బి) 2  సి) 5  డి) 4

15. తెలుగులో వచనములు ఎన్ని విధములు

ఎ) 4 బి) 3 సి) 2 డి) 5

16. కింది వాటిలో నిత్య ఏకవచనములు ఏవి?

ఎ) సస్యవాచక శబ్దములు బి) లోహవాచకశబ్దములు
సి) సంభార వాచక శబ్దములు డి) ఇవన్నీ

17. కింది వాటిలో నిత్య ఏకవచన పదమేది?

ఎ) వరి బి) ఆముదం సి) బంగారం డి) ఇవన్నీ

18. కింది వాటిలో నిత్య బహు వచన పదమేది?

ఎ) కందులు బి) పాలు సి) ఉసుళ్ళు డి) ఇవన్నీ

19. కింది వాటిలో నిత్య బహు వచన పదం కానిది ఏది?

ఎ) పేలాలు బి) కేలు సి) పెసలు డి) కుప్పిగంతులు

20. పని జరిగినట్లుగా చెబితే అది ఏ కాలం?

ఎ) భవిష్యత్ బి) వర్తమాన సి) ఆద్ధర్మార్థక డి) భూత

21. భూతకాల అసమాపకక్రియను ఏమంటారు?

ఎ) శత్రర్థకము బి) అప్యర్థకము సి) క్త్వా ర్థము డి) ప్రశ్నార్థకం

22. జరుగుతున్న పనిని గురించి చెబితే అది ఏ కాలం?

ఎ) భూత బి) వర్తమాన సి) భవిష్యత్ డి) ఆద్ధర్మార్థక

23. జరుగబోయే పనిని తెలియజేస్తే అది ఏ కాలం?

ఎ) భవిష్యత్ బి) ఆద్ధర్మార్థక సి) వర్తమాన డి) భూత

24. 'సూర్యుడు ఉదయించును' ఈ వాక్యం ఏ కాలాన్ని సూచిస్తుంది

ఎ) వర్తమాన బి) భూత సి) ఆద్ధర్మార్థక డి) భవిష్యత్

25. స్త్రీ ఆర్యగ్జడ భిన్నంబులును, వాటి విశేషణంబులను ఏమంటారు?

ఎ) పులింగం బి) మహాద్వాచకం సి) మొదటిరెండు డి) మహాతీవాచకం

26. స్త్రీలను, వాటి విశేషణములను తెలియజేసే శబ్దాలను ఏమంటారు?

ఎ) స్త్రీలింగం బి) మహాతీవాచకం సి) మొదటిరెండు డి) అమహద్వాచకం

27. అమహాద్వాచకం అనగా

ఎ) ఆర్యక్కులు బి) జడములు సి) మొదటిరెండు డి) మహాత్తులు

28. కొరకు, కై అనునవి ఏ విభక్తిలో వచ్చే ప్రత్యయాలు?

ఎ) ద్వితీయ బి) చతుర్థీ సి) పంచమీ డి) తృతీయ

29. కింది వాటిలో సప్తమి విభక్తీ ప్రత్యయం?

ఎ) యొక్క బి) చేత సి) వలన డి) అందు

30. ద్వితీయ విభక్తి ప్రత్యయం?

ఎ) నిన్ బి) కూర్చి సి) నున్ డి) ఇవన్నీ

31. వాక్యాంత బిందువును ఏమంటారు?

ఎ) కామా బి) కోలన్ సి) ఫుల్‌స్టాప్ డి) సెమీ కోలన్

32. వ్యక్తుల పేర్లను సంక్షిప్త రూపంలో రాసేటప్పుడు ఏ విరామ చిహ్నాన్ని ఉపయోగించాలి?

ఎ) సెమీ కోలన్ బి) కామా సి) కోలన్ డి) ఫుల్‌స్టాప్

33. ఒక పెద్ద వాక్యంలో అసమాపక క్రియలను వాడిన తరువాత ఏ విరామ చిహ్నాన్ని ఉపయోగించాలి?

ఎ) కామా బి) ప్రశ్నార్థకం సి) ఆశ్చర్యార్థకం డి) కుండలీకరణం

34. వాక్యంలో అంకెలను అక్షరాల్లో రాసేటప్పుడు వాడాల్సిన విరామ చిహ్నం

ఎ) అనుకరణ చిహ్నం బి) ఆశ్చర్యార్థక చిహ్నం సి) కుండలీకరణం డి) ఎండాష్

35. వాక్యంలో వరుసగా కొన్ని పదాల పట్టికను ఇచ్చే ముందు వచ్చే విరామ చిహ్నం?

ఎ) న్యూన బిందువు బి) కోలన్ సి) న్యూన బిందువు, కోలన్ డి) సెమీ కోలన్

36. గ్రంథాంతరాల నుంచి యథాతథముగా గ్రహించిన భాగాన్ని సూచించేటప్పుడు వాడే విరామ చిహ్నం?

ఎ) ప్రశ్నార్థకం బి) ఆశ్చర్యార్థకం సి) అనుకరణ చిహ్నాలు డి) కుండలీకరణం

**జవాబులు**

1) సి 2) సి 3) సి 4) డి 5) ఎ 6) సి 7) డి 8) సి 9) బి 10) డి 11) సి 12) ఎ 13) బి 14) ఎ
15) సి 16) డి 17) డి 18) డి 19) బి 20) డి 21) సి 22) బి 23) ఎ 24) సి 25) సి 26) సి 27) సి 28) బి
29) డి 30) డి 31) సి 32) డి 33) ఎ 34) సి 35) సి 36) సి